శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

మంథని, జనవరి7: మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి మంత్రి పట్టణంలో పర్యటించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ. 24.5 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం మంత్రి ఆలింకో సంస్థ నిర్వహించిన శిబిరంలో ఎంపికైన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. మంథని ఆర్డీవో సురేశ్, కమిషనర్ మనోహర్, తహసీల్దార్ రాజయ్య, ఈఈ సంపత్, ఏఈ మౌనిక, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రినిటి ఆధ్వర్యంలో బ్రెయిన్ జాప్ పరీక్ష

వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న ట్రినిటి విద్యా సంస్థల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి కమాన్, జనవరి 7 : ట్రినిటి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19న జిల్లాలోని 3నుంచి 10వ తరగతి విద్యార్థులకు 'బ్రెయిన్ జాప్' కాంపిటేటివ్ పరీక్ష నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటి హైస్కూల్‌లో మంగళవారం బ్రెయిన్ జాప్ టెస్ట్ పోస్టర్‌ను మనోహర్‌రెడ్డి విడుదల చేశారు. ఆసక్తి గల విద్యార్థులు పట్టణంలోని ట్రినిటి ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 18లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి తరగతి నుంచి విజేతకు రూ. 50వేల ప్రైజ్ మనీ అందజేస్తామని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామాల్లో డీపీవో పర్యటన

ధర్మారం,జనవరి7: డీపీవో వీర బుచ్చయ్య మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. సందర్శించారు. ముందుగా మల్లాపూర్‌లో పర్యటించారు. గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డు, నర్సరీ, శానిటేషన్, వాటర్ ట్యాంక్‌లను పరిశీలించారు. అనంతరం జీపీ కార్యాలయంలో ఇంటి పన్ను వసూళ్లపై కార్యదర్శిని అడగి తెలుసుకున్నారు. గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ సిబ్బందిని పిలిపించి బకాయిలు రూ.22,878 చెల్లించేలా చర్యలు తీసుకున్నారు.అనంతరం జక్కన్నపల్లి ఎస్టీ మినీ బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఇక్కడ డీఎల్‌పీవో వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో కే రమేశ్, ప్రిన్సిపాల్ శ్రీలత, ఈజీఎస్ ఏపీవో నాడెం రవి పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన

కోల్‌సిటీ, జనవరి 7: గోదావరిఖని లోని గాంధీనగర్‌లో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన లభించింది. 27వ డివిజన్ కార్పొరేటర్ కలువల శిరీష శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ శ్రీనివాస్ ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో పర్యటన

అంతర్గాం, జనవరి 7: అంతర్గాం ఎంపీడీవో వాజిద్ అలీ మంగళవారం పలు జీపీలను సందర్శించారు. ఎల్లంపల్లి, మూర్మూరు పంచాయతీల్లో నర్సరీలను పరిశీలించి వాటి పురోగతికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి కమల పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR
O.S. No. 48 of 2020

Between:-
Karra Ravinder Reddy. ....Plaintiff.
AND
Ganji Mallesh & 4 Others, ...Defendants.

NOTICE

To
The Defendants Nos. 2, 4 & 5.
1). Smt. Bodakunta Shashikala, Wio. Srinivas, Aged: 35 years, Occ: Housewife, R/o. H.No.21-2186/B, Sadhana-Nagar locality of Ramagundam Town and mandal proper of Peddapally district. ...Defendant No.2.
2). Gangadi Sampath Reddy, S'o. Thirupathi Reddy, Aged: 41 years, Occ Software, Rio. H.No.19-1-73, Markandeya Colony locality of Godavarikhani Town of Ramagundam mandal of Peddapally district. ...Defendant No.4
3). Malka Srinivas, S/o. Thiorupathi Reeddy, S/n. Thirupathi Reddy, Aged: 41 years, Ocu: Software, Rio. ILNo.19-1-73, Markandeya Colony locality of Godavarikhani Town of Ramagundam mandal of Peddapally district. ...Defendant No.5.

Whereas the Plaintiff above named has filed the above Suit along with Injunction Petition on the file of the 1st Addl Junior Civil Judge at Karimnagar and the above Suit along with Injunction is posted to **31-01-2025** for your appearance and Written Statement and Counter.

Therefore, take notice that the above Suit along with Injunction Petition is posted to **31-01-2025** for your appearance and Written Statement and Counter. In case of default, the Suit will be heard and Getermined in your absence.

// By Order of the Hon'ble Court //
Sd/- **VURIMETALA RAJESH**
Advocate
Counsel for the Plaintiff
H.No.3-7-235, Vavilalapalli, Karimnagar.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI
O.S. No. 106 of 2024

Between:
Parupalli Anusha ...Plaintiff.
AND
The Post Master Gr-1, Manthani S.O, Manthani, Dist: Peddapalli & another ...Defendants

To,
All Concerned Defendant no.2

NOTICE

Whereas the above named Plaintiff have filed A suit for declaration, declaring the plaintiff is entitled to claim the PMJJBY of SB A/C no. 36435496391- JJ412 being Class-1 Legal Heir of her Mother Late Parupalli Padma.

That the said case is posted on 21.01.2025 for your appearance at 10.30 A.M before the said court. Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.

"By Order of the Court "
Sd/- **KVLN Hari Babu & B. ANJANEYULU,** Advocates
Manthani. Cell: 9014222255

భరోసా ఇవ్వని కాంగ్రెస్‌ను బండకేసి కొట్టాలె

ఎలిగేడు: ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి, జనవరి 7 : రైతులకు అడ్డంకులు లేకుండా భరోసా కల్పించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండకేసి కొట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పిలుపునిచ్చారు. రైతులకు మద్దతుగా పంటల పెట్టుబడి సాయం రూ. 15 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జూలపల్లిలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. నల్ల కండువాలతో మహిళఊూ కూలీలు, రైతులు, కార్యకర్తలతో కలిసి పొలంలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. వాడ వాడలా బైక్ ర్యాలీ తీసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. బీఆర్ఎస్ అమలు చేసిన 'రైతు భరోసా'కు అడుగడుగునా కోతలు పెడుతూ రైతుల ఉసురు తీసుకుంటున్నారని రఘువీర్ సింగ్ మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు విశారపు వెంకటేశం, కూసుకుంట్ల రమారాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ తోట ముత్తలింగం, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీశ్, కన్నం రమేశ్, చొప్పరి శేఖర్, మెండె ఓదెలు, రేశవేని మల్లేశం, పూరెల్ల గంగయ్య, లక్కాకుల శ్రీనివాస్, నారగోని శంకరయ్య పాల్గొన్నారు.

రైతు భరోసా రూ. 15 వేలు ఇవ్వాల్సిందే..

ఎలిగేడు, జనవరి 7 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 'రైతు భరోసా' రూ. 15 వేలు చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎలిగేడు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇక్కడ మాజీ ఎంపీపీ తానిపర్తి ప్రవంతి మోహన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచులు రాచర్ల కొమురయ్య రాజా, చిలుముల లక్ష్మణ్, నాయకులు కాంపెల్లి బాపయ్య, న్యాతరి పోశాలు, బాసంపెల్లి వినోద్, బాసంపెల్లి రాజేశ్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

పెద్దపల్లి, జనవరి 7: ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు మెరుగైన సేవలందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులకు సూచిం చారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్‌సీడీ సర్వే, డయాగ్నొస్టిక్ హబ్, ఎంఎల్‌హెచ్‌పీ పని తీరుపై కలెక్టరేట్‌లో మంగళవారం వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గర్భిణుల హెల్త్ చెకప్ రెగ్యులర్‌గా సకాలంలో జరగాలని, ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ 100 శాతం కావాలన్నారు. ఎన్‌సీడీ సర్వే ఇప్పటి వరకు 92 శాతం సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. ఈనెలాఖరు వరకు మిగిలిన సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో జిల్లా ముందుంజలో ఉందని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేసే మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్ హెచ్‌పీ) మరింత మెరుగ్గా సేవలు అందించాలన్నారు. సమావేశం లో డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, డీసీహెచ్‌ఎస్ శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

మార్చి లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

పంచాయతీరాజ్ శాఖలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించి మార్చిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిపై పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం సమావేశమై మాట్లాడారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. సమావేశంలో పీఆర్ ఈఈ గిరీశ్‌బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

డంప్ యార్డు పనులు అడ్డగింత

జ్యోతినగర్, జనవరి 7: ఎన్టీపీసీ మేడిపల్లి శివారు ఓసీపీ 4 రోడ్‌లో డంప్ యార్డు కోసం చేపడుతున్న పనులను మూడో డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. మున్సిపల్ జెసీపీతో పనులు నిర్వహిస్తుండగా అడ్డుపడిన కార్పొరేటర్ సమీప గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఆడిషనల్ కలెక్టర్‌కు విన్నపించారు. మరోచోట స్థల పరిశీలనకు సింగరేణి అధికారులతో సంప్రదించనున్నట్లు ఆడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు.

అంబేద్కర్ చౌక్‌లో దళితుల ఆటపాట

జ్యోతినగర్(రామగుండం), జనవరి 7: ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన లక్షడప్పులు, వెయ్యి గొంతుకల రథయాత్రకు మద్దతుగా రామగుండం అంబేద్కర్ చౌక్ వద్ద మాదిగ ఐక్యవేదిక నిర్వహించిన దళితుల ఆటపాట మార్మోమోగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు జైభీమ్ జై మాదిగ అంటూ నినదించారు. ఇక్కడ ఐక్యవేదిక నాయకులు వడ్డెపల్లి సురేశ్ మాదిగ, మానుమండ్ల రమేశ్ మాదిగ, బూషిపాక సంతోష్ మహరాజ్, కుక్క గంగాప్రసాద్ మాదిగ, ఆరుముల్ల సదానందం, కల్వల శ్రీనివాస్, ఇరికిళ్ల శంకర్, ఆరెపల్లి క్రాంతికుమార్, సుందిల్ల సుదానందం, లంక దాసరి సదానందం, వడ్డెపల్లి రమేశ్ ఉన్నారు.

ఓసీపీ-3 ఓబీ పనుల పరిశీలన

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 7 : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో ఓబీ పనులను డైరెక్టర్ (పీపీఅండ్ పా) జీ. వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఆర్జీ-1,2 ఏరియా జీఎంలు లలిత్ కుమార్, వెంకటయ్య, సేఫ్టీ రామగుండం రీజియన్ జీఎం కెహెచ్‌ఎస్ గుప్తాలతో కలిసి ప్రాజెక్టుకు చేరుకున్నారు. ఓబీ పనులను నిర్వహిస్తున్న ఆర్వీఆర్ కంపెనీ అధికారులతో కలిసి ఓబీ పనుల పని తీరును పరిశీలించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఓబీ వెలికతీత పనులు ఆలస్యం కావడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓబీ వెలికతీత పనులు ఆలస్యం కావడం వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి అనుగుణంగా ఓబీ వెలికతీత పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట పీఓ మధుసూధన్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్ ఉన్నారు.

ఇంగ్లీష్ ఐ-పాస్ పుస్తకావిష్కరణ

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 7: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల పరిషత్ గాంధీ పార్క్ ప్రాథమిక పాఠశాలలో పదో తరగతి ఆంగ్లం ఐ-పాస్ ప్రశ్నావళి పుస్తకానిన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి మాధవి ముఖ్యఅతిథిగా హాజరై ఐ పాస్ ప్రశ్నావళి పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. పుస్తక రచయిత గడ్డం జగదీశ్వర్ స్టడిస్కిల్స్ ప్రశ్నలు రూపొందించడం అభినందనీయమన్నారు. ఇక్కడ జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పీఎం షేక్, ఎల్టా జిల్లా అధ్యక్షుడు అశోక్, ఆంగ్లం ఉపాధ్యాయులు హరీశ్, కనకయ్య, రవీందర్, సునీల్, వెంకటేశ్, గోపి, ఉమ, మధుకర్, అరుణ, జ్యోతి, రమేశ్, గౌతమి, సత్యవతి, ఫార్హీన్, శోభరాణి, రవి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఓదెల, జనవరి 7: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. నాంపాసానిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఈరవేని శ్రీకాంత్ స్పోర్ట్స్ దుస్తులు వితరణ చేయగా ఎమ్మెల్యే వారికి అందజేశారు. పాఠశాలలో కిచెన్ షెడ్, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఎంఈవో రమేశ్, హెచ్ఎం పద్మ, పొత్కపల్లి ప్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి పాల్గొన్నారు.

సింగిల్ విండో కార్యాలయం ప్రారంభం

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 7: కనుకుల ప్రాథమిక పీఏసీఎస్ పరిధి రామునిపల్లి, కనుకుల గ్రామాల్లో నిర్మించిన గోదాములతో పాటు సంఘం కార్యాలయంలో అదనంగా నిర్మించిన భవనాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఏఏంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, డీసీవో శ్రీమాల, అస్టిసెంట్ రిజిస్ట్రార్లు ఎం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మేనేజర్ శశిధర్‌రావు, విండో చైర్మన్లు కోట వీణా-రాజమల్లారెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, సూపర్ వైజర్ సాగర్ రెడ్డి, వైస్ చైర్మన్ కొమ్మిడి వెంకట్ రాంరెడ్డి, సీఈవో బొంగోని శంకరయ్య గౌడ్, సభ్యులు అశోక్, శంకరయ్య, రమేశ్, శ్రీనివాస్, నారాయణ, శ్రీనివాస్, లలిత, జగన్, చంద్రశేఖర్ రెడ్డి, కనుకమ్మ, పూజరి కాండురి వాసు, విండో మాజీ చైర్మన్ లింగారెడ్డి ఉన్నారు.

ఐటీఐలో అవగాహన సదస్సు

జ్యోతినగర్(రామగుండం), జనవరి 7: రామగుండంలోని ఐటీఐ కళాశాలలో మంగళవారం షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. షీటీమ్ మెంబర్ స్నేహలత మహిళ భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఇక్కట షీటీమ్ సభ్యుడు సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నర్సరీల పరిశీలన

పెద్దపల్లి రూరల్, జనవరి7: మండలంలోని హన్మంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లిలోని నర్సరీలను డీఆర్డీవో కలిందిని మంగళవారం పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని నిర్వాహకులకు సూచించారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ఫయాజ్, ఏపీవో రమేశ్ బాబు, జేఈ రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది ఉన్నారు.

నేడు ఉపకరణాల పంపిణీ

పెద్దపల్లి రూరల్, జనవరి 7: పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను బుధవారం పంపిణీ చేయనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి పీ వేణుగోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో అలీంకో క్యాంప్‌లో ఎంపికైన వారంతా కలెక్టరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఉపకరణాల పంపిణీకి హాజరు కావాలని సూచించారు.

రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

ఓదెల, జనవరి 7: గొల్లపల్లి- రూపునారాయణపేట గ్రామాల మధ్యన ఉన్న ఎల్‌సీ గేట్ నంబర్ 27 వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఇక్కడ ఉన్న రైల్వే గేట్‌ను ఎత్తివేసి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు వచ్చింది. తాము భూములను కోల్పోవలసి వస్తున్నందున తమకు బ్రిడ్జి వద్దని ఇక్కడి రైతులు ఆర్డీవోకు తెలిపారు. తహసీల్దార్ యాకన్న, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమాన్‌పూర్, జనవరి 7: మండలంలోని పేరపల్లికి చెందిన ఆకుల శ్రవణ్ కుమార్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రవణ్‌కుమార్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కమాన్‌పూర్ మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తోడేటి రాజేర్, ఆకుల కుమార్, తోడేటి రవి, జంజర్ల అనిల్, బోగే తిరుపతితోపాటు తదితరులున్నారు.

9న విద్యుత్ వినియోగదారుల సదస్సు

రామగిరి, జనవరి 7 : ఈనెల 9న రత్నాపూర్ రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ ఎన్‌వీ.వేణుగోపాలాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇతర సమస్యలపై రాత పూర్వకంగా తమకు ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంటలు వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

చెస్ అసోసియేషన్ కార్యవర్గం

కాల్వశ్రీరాంపూర్, జనవరి07: చెస్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు జి శ్రీనివాస్ మంగళవారం ప్రకటించారు. అధ్యక్షునిగా కొక్కీస దేవేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జూసాక ఉమా మహేశ్వర్, ఉపాధ్యక్షులుగా కోట సదయ్య, చింతల దేవమణి, సంయుక్త కార్యదర్శులుగా మెట్టు శ్రీకాంత్, శ్రీలేఖ,కోశాధికారిగా గాదర్ల లావణ్య, కార్యవర్గ సభ్యులుగా కల్వల అర్చన, స్వాతి, జ్యోత్స్నాదేవి, కావ్య, గుర్రం దివాకర్‌గౌడ్, పీ కావ్య, శ్రావణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

రామగిరి, జనవరి 7: స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బందిని ఈజీఎస్‌లో రోజువారీ లేబర్ ఎంత మంది వస్తున్నారు? నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ ఎంత వరకు పూర్తయింది, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఎంతవరకు పూర్తి చేశారు? సర్వేలో ఇంకా పూర్తి కాని వారికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో శైలజారాణి, సూపరింటెండెంట్ ఉమేశ్, ఈసీ లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ ఎండీ షరీఫ్, డీఎలు అఖిల, సుప్రియ, సీవో సత్యం ఉన్నారు.

దవాఖాన మరమ్మతు పనుల పరిశీలన

మంథని, జనవరి7: మంథని ప్రభుత్వ దవాఖానలో చేపట్టిన మరమ్మతు పనుల పురోగతిపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సంతృప్తి వ్యక్తం చేశారు. మంథని ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని మూడు వార్డుల్లో మరమ్మతు పనులు చేపట్టగా రెండు వార్డుల్లో పూర్తయ్యాయి. కార్యక్రమంలో మెడికల్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ గణపతి, అధికారులు పాల్గొన్నారు.

సీబీఐతో విచారణ జరిపించాలి

పెద్దపల్లి టౌన్, జనవరి 7: బస్తర్‌లో జర్నలిస్టు చంద్రకాంత్ హత్య ఘటనపై సీబీఐతో న్యాయ విచారణ జరిపించాలని దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్ డిమాండ్ చేశారు.పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలను వారు ఖండించారు. జర్నలిస్టులను కాపాడేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ ప్రజా సంఘాలు, విరసం నాయకులు బాలసాని రాజయ్య, గాండ్ర మల్లేశం, గుమ్మడి కొమురయ్య, ఐజేయూ దాడుల కమిటీ అధ్యక్షుడు సీపల్లి రాజేశం, నాయకులు మల్లన్న, ఎరుకల రాజన్న, పోన్నం రాయమల్లు, చంద్రమొగిలి, అశోక్, జర్నలిస్టులు హాజరయ్యారు.

మానసిక ఒత్తిడిని అధిగమించాలి

మంథని, జనవరి7: విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలని టెలిమానస్ కౌన్సిలర్లు డాక్టర్ ఓర్సు రాయలింగు,ఇనుములపల్లి జ్యోతి సూచించారు. మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం టెలిమానస్ ఆధ్వర్యంలో మానసిక ఒత్తిడి జయించడంపై కౌన్సిలర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట ఉష, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పసికందును తీసుకెళ్తున్న పోలీసులు

రైల్వే ట్రాక్‌పై పసికందు

- మూడు నెలల బాబును వదిలివెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు
- పెద్దపల్లి ఎంసీహెచ్‌కు తరలింపు

పెద్దపల్లి టౌన్, జనవరి 7 : పెద్దపల్లి-కూనారం రైల్వే ట్రాక్‌పై సుమారు మూడు నెలల వయసున్న మగ పసికందును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. జిల్లా కేంద్రంలోని ఎలోసీ గేట్ దగ్గర అప్‌లైన్ యూడీ లైన్ మధ్య మంగళవారం ఉదయం వేళ వదిలివెళ్లినట్లు తెలుస్తుండగా, ఈ ఘటన పెద్దపల్లి ప్రజలను నివ్వెరపోయేలా చేసింది. విషయం తెలుసుకున్న రైల్వే సీఐ సురేశ్ గౌడ్, పోలీసులు అక్కడికి చేరుకొని పసికందును హుటాహుటిన పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. చిన్న పిల్లల ప్రత్యేక వార్డులో వైద్యులు పసికందును పరీక్షించారు. షుగర్ లెవల్స్ తక్కువగా ఉన్నట్లు గుర్తించి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం పసికందు ఆరోగ్యంగా ఉన్నట్లు ధ్రు వీకరించారు. రెండు రోజుల చికిత్స అనంతరం జిల్లా పిల్లల ప్రొటెక్షన్ విభాగం అధికారులకు అప్పగించనున్నట్లు తెలిసింది.

మూడు రోజులు తాగు నీటి సరఫరా బంద్

పెద్దపల్లి, జనవరి7: తాగు నీటి సరఫరా పైపు లైన్ల మరమ్మతు దృష్ట్యా పెద్దపల్లి పట్టణంతో పాపటు పెద్దపల్ల